తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

ఆదివారం
04 మే 2025

పేజీలు : 08





## నీట్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి..

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి పరిశీలించారు.



వార్త మెయిన్ 3లో

## వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




నస్పూర్, మే 3, (జనంసాక్షి): వేసవి సెలవులలో విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందిస్తూ పాఠ్య,పాఠ్యేతర అంశాలను అందిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి బాలికల వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.

4లో...

## బాలికలకు మానసిక, శారీరక దృఢత్వానికి కరాటే అవసరం

**డాక్టర్ అనిత**

**నిర్మల్ రూరల్, మే3(జనం సాక్షి) :** సమాజంలో బాలికలకు మానసిక, శారీరక దృఢత్వానికి కరాటే చాలా అవసరమని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అనిత తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని వివేక్ పాఠశాలలో ఝాన్సీ లక్ష్మీబాయి ఉచిత కరాటే శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ అనిత మాట్లాడుతూ బాలికలు చిన్నప్పటినుండి మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని,అనుకున్న లక్ష్యాలను సాధించుటకు భవిష్యత్తులో ఎలాంటి ఆటంకాలు అయినా ఎదుర్కొని ముందుకు వెళ్లాలని బాలికలకు సూచించారు.



ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లి అన్ని రంగాలలో దూసుకెళ్లాలని ఆమె తెలిపారు.కరాటే నేర్చుకోవడం ద్వారా బాలికలు తమను తాము రక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘ చలక్ నూకల విజయ్ కుమార్, జపాన్ కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జితేందర్ సింగ్ భాటియా,వివేక్ పాఠశాల కరస్పాండెంట్ గంద్ర రమేష్,మంచిర్యాల నాగభూషణ్,ఆడెపు సుధాకర్,గన్నేరి ప్రభు,విద్యాసాగర్, కరాటే శిక్షకులు మృణాళిని, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకూడదు

- నిబంధనల ప్రకారం ఇసుక ర్యాంప్ లు నడపాలి
- ఎక్కబడితే అక్కడ లారీలను నిలిపి ప్రజలను ఇబ్బందికి గురిచేస్తే సహించేది లేదు
- అవసరమైతే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ర్యాంప్ ల రద్దుకు మద్దతిస్తాం
- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సూర్య



**ములుగు ప్రతినిధి, మే 03(జనంసాక్షి) :** ములుగు జిల్లాలోని పలు ఇసుక ర్యాంప్ లల్లో ర్యాంప్ ఓనర్లు తమ ఇష్టానుసారంగా ర్యాంప్ లని నడుపుతూ ప్రజా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విదంగా వ్యవహరిస్తున్నారని, ఎక్కడపడితే అక్కడ నిబంధనలకు విరుద్దంగా లారీలను పార్కింగ్ చేస్తూ రహదారిపై ప్రయానించే అమాయక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, చాలా గ్రామాల నుండి తమకు పిర్యాదులు చేస్తున్నారని మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సూర్య అన్నారు. ఎక్కడ పడితే అక్కడ నిబంధనలకు విరుద్దంగా లారీలను నిలిపి వేయడం వల్ల వాహనదారులకు మరియు ప్రయాణికులకు ఇబ్బందికర వాతవరణం నెలకొంటుందని కొన్ని చోట్ల ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం వాటిల్లుతుంది అని అది ప్రజా శ్రేయస్సుకు ప్రమాధాకరం అని అన్నారు. కాంట్రాక్టర్లు ఇసుక రాంప్ యజమానులు ప్రజా సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని ముందు లారీలకు పార్కింగ్ స్థలాన్ని కేటాయించిన తర్వాతే ర్యాంప్ నిర్వాహణ చేయాలని కోరారు. లేని యెడల ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కఠిన చర్యలు తీసుకునేలా లేదా ఆ ర్యాంప్ లని నిలిపివేసేలా చర్యలుంటాయని అన్నారు. ప్రజా శ్రేయస్సే మన సీతక్క లక్ష్యం అని ప్రభుత్వానికి ర్యాంప్ నిర్వాహుకుల నుండి ఎటువంటి చెడ్డ పేరు వచ్చిన సహించేది లేదని సూర్య అన్నారు.



## రూ.5 కోట్లతో మోడల్ బస్టాండ్ నిర్మాణం..

వార్త మెయిన్ 10లో

- రెండు ఎకరాల స్థలం కేటాయింపు..
- నెరవేరనున్న చెల్పూరు వాసుల కల..
- ఎమ్మెల్యే గంఢ్ర సత్యనారాయణరావు..
- జెన్కో సీఈతో కలిసి స్థల పరిశీలన..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చెల్పూరు వాసుల కల నెరవేరబోతుంది. సుమారు రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించి, ఐదు కోట్లతో మోడల్ బస్టాండ్ నిర్మించేందుకు ఎంతో సంకల్పంతో స్థానిక ఎమ్మెల్యే గంఢ్ర సత్యనారాయణరావు కృషి చేస్తున్నారు. అందుకోసం శనివారం జన్కో సీఈ తో కలిసి ఆయన బస్టాండ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు.

## ఫిర్యాదుదారులు నేరుగా వచ్చి కలవచ్చు

- సమస్యలు పరిష్కరిస్తాం
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్




**మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** పోలీస్ శాఖ అనేది ప్రజలకు సేవ చేయడానికి ఉండే సంస్థ ప్రతి పౌరుడు తమ సమస్యలు అభ్యర్థనలు ఫిర్యాదులు నేరుగా పోలీస్ అధికారులకు తెలియజేసే హక్కు కలిగి ఉన్నారు ఇందులో ఎటువంటి మధ్యవర్తులు, సిఫార్సుదారులు ఎలాంటి ఇతర ప్రభావాలు అవసరం లేదని ఎస్పీని కలవడానికి ఎవరైనా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయానికి రావచ్చుని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రాంనాద్ కేకన్ ఐపిఎస్ అన్నారు. మేము ప్రజల అవసరాలను గౌరవించి, పారదర్శకమైన విధానాలతో స్పందించడానికి కట్టుబడి ఉన్నాము. ఎస్పీ కార్యాలయం ప్రతిరోజూ విధివిధానాల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ప్రజలు తమ సమస్యలను స్వయంగా చెప్పగలగడం ద్వారా సమస్యల పరిష్కారం త్వరితగతిన జరుగుతుంది. మధ్యవర్తులు లేదా ఇతరులు ప్రజల సమస్యలను తప్పుగా లేదా వక్రీకరించిన విధంగా తెలియజేసే అవకాశం ఉంది. అందువల్ల, ప్రజల సౌకర్యార్థం మరియు న్యాయం అందించాలనే ఉద్దేశ్యంతో, ఎవరూ ఎటువంటి భయాందోళన లేకుండా నేరుగా ఎస్పీ గారిని కలవచ్చు. పోలీసులు ప్రజల స్నేహితులుగా ఉండే విధంగా వ్యవహరించడమే మా లక్ష్యమని వారు అన్నారు

# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కేంద్ర ప్రభుత్వం పై చేస్తున్న ఆరోపణలు అర్ధరహితం

**– బిజెపి సీనియర్ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి**

**మంచిర్యాల ప్రతినిధి మే 3 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు , అభివృద్ధి పథకాలలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో లక్షల కోట్ల రూపాయలతో ఖర్చు చేస్తుంటే బీ.ఆర్.స్ , కాంగ్రెస్ పార్టీలు కేంద్ర ప్రభుత్వం పై అర్ధరహితమైన ఆరోపణలు చేస్తున్నారని, బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కేంద్ర ప్రభుత్వం 11 ఏండ్లలో 11 రూపాయలు కూడా ఇవ్వలేదని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడటం సిగ్గు చేటు అని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంక టేశ్వర్ గౌడ్ , బీజేపీ సీనియర్ నాయకులు రఘునాథ్ అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...ఈనెల 5 న కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల మధ్య కేంద్ర ప్రభుత్వం 3500 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 363 జాతీయ రహదారి ప్రారంభోత్సవానికి ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ క్రాస్ రోడ్ వద్దకు వస్తున్ననేపథ్యంలో అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన హాజరవుతున్న సందర్భంగా జిల్లా ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు . ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ కేంద్రంలో 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం దేశ వ్యాప్తంగా జాతీయ రహదారులు అభివృద్ధిలో భాగంగా మంచిర్యాల , చంద్రాపూర్ మధ్య 3500 కోట్ల రూపాయల వ్యయంతో జాతీయ రహదారి నిర్మాణం పూర్తి చేసి జాతికి అంకితం చేయడానికి ఈనెల 5 న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కాగజ్ నగర్ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారి ప్రారంభోత్సవం మరియు బహిరంగ సభలో పెద్ద ఎత్తున



బీజేపీ కార్యకర్తలు , ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంత జరిగిందో ప్రజలకు తెలుసు అని అన్నారు. మరొకసారి బీజేపీ పార్టీ పై వి మర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి , పేద ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పురుషోత్తం, పట్టి వెంకట కృష్ణ, దుర్గం అశోక్, ఎనగందుల కృష్ణ మూర్తి, గుండా ప్రభాకర్, వంగపల్లి వెంకటేశ్వర రావు, వెంకట రమణ రావు , పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**– పిఎస్ సియస్ చైర్మన్ తిరుపతి రెడ్డి**

**మహదేవపూర్: మే 3 (జనంసాక్షి):** ఐటీ శాఖ మంత్రి చోరువతోనే జిల్లా కలెక్టర్ తో పాటు పలు శాఖలకు సంబంధించిన అధికారులు వద్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని ప్రకృతి వైఫల్యంతో అర్ధరాత్రి కురిసిన వర్షానికి రైతులు పోసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొందరి రైతు ధాన్యము తడిసిన విషయము వాస్తవమేనని సింగల్ విండో చైర్మన్ అన్నారు. గత రెండు రోజుల క్రితం రాత్రి ఒంటి గంట ప్రాంతంలో భారీ వర్షం కురియడం వల్లవరి ధాన్యం తడిసిన విషయం వాస్తవమే కానీ నేను పిఏసిఎస్ చైర్మన్ గురువారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో వరి ధాన్యము కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్ళి రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగిందని శనివారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో పాత్రికేయుల సమక్షంలో ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి ఆయన మాట్లాడినారు.అదేరాత్రి సమ యంలో ప్రకృతి వైఫల్యంతో అకాల వర్షం కురియడంతో వర్ద నీరు చేరి కొం దరి రైతుల ధాన్యం తడిసినందున మా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చొర వతో జిల్లాకలెక్టర్‌తో పాటు పలు సంబంధిత శాఖ అధికారులను మహదే వపూర్ వద్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని అన్నారు. అదే విధంగా విపత్కార సమయంలో



అకాల వర్షం కురియడంవల్ల ధాన్యము తడి చిందని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకుంటుంది. కానీ శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు వర్షానికి నష్టపోయిన రైతులకు పదివేల రూపాయలు ఒక్కొక్కరికి ఇవ్వాలని మీరు అనడం సిగ్గుచేటుగా ఉందని గతంలో అధి కార పార్టీలో ఎమ్మెల్యేగా పుట్ట లింగమ్మ ట్రస్ట్ చైర్మన్ గా ఉండి నష్టపోయిన రైతులకు ఎన్ని డబ్బులు సహాయం చేసినావో ఒక్కసారి చెప్పవలసిన అవసరం ఉందని కోట రాజబాబు అన్నారు. ఈ వర్షాన్ని ఏవ్వరు కూడా ఆపలేరని నీవు మా నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు, శీను బాబు పై విమర్శలు చేస్తే నీకు తగిన గుణపాఠం తప్పదని ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రాణి బాయి, గుర్తు చేసినారు.

## విది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రొటెక్షన్ వాచర్లకు యూనిఫామ్ బ్యాగుల పంపిణీ





**సారంగాపూర్ మే 3 (జనంసాక్షి):** విధి ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అర్బన్ పార్క్‌చించోలి నందు అటవీ శాఖలో పని చేసే ప్రొటెక్షన్ వాచర్లకు బ్యాగ్ యూనిఫామ్ షూస్, లాటీ లను శ్రీ శరవనన్, ఐఎఫ్ఎస్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ నాగిని భాను జిల్లా అటవీ అధికారిని చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ ఎన్జీవో నిర్మల్ జిల్లాలోని బుర? లెగిడి అను ఆదివాసి గ్రామాన్ని దత్తత తీసుకొని పాఠశాలలో కావలసిన ప్రాథమిక వసతు లను, వికలాంగులకు ట్రై సైకిళ్లను, బడి మానేసిన డ్రాప్ విద్యార్థులను బడిలో చేర్పించే విధంగా కృషి చేస్తున్నారు. ఈ ఎన్జీవో ద్వారా పర్యావరణం, విద్య, ఉపాధి, ఆరోగ్యం అను అంశాలపై పనిచేస్తున్నట్లు, అలాగే నిర్మల్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల దాహార్తిని తీర్చడం కోసం 50 వేల రూపాయలతో 50 నీటి చలమేలను అటవీ శాఖ పర్యవేక్షణలో తవ్వించినట్లు విధి ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ ధీరజ్ కావేరి మరియు డాక్టర్ విజయ కావేరీలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ టాస్క్ ఫోర్స్ ఎఫ్ఆర్ఓ, రాథోడ్ అవినాష్ ఎఫ్ఆర్ఓ మామడ, ఎండి నజీర్ ఖాన్ ఉప అటవీ క్షేత్రాధికారి, సారంగాపూర్, వేణుగోపాల్ ఎఫ్ఎస్ఓ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధి

**పాలకుర్తి, మే03 (జనం సాక్షి):** పాలకుర్తి ఎమ్మె ల్యే మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇ ంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల సహకారంతో గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పరుస్తున్నట్లు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బిరు సోమేశ్వర్ అన్నారు, శనివారం మండలంలోని ఈర వెన్ను గ్రామంలో చేపట్టే సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి సమ స్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసు కురావడంతో వెంటనే నిధులు మంజూరు ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఏఎంసీ డైరెక్టర్ అశోక్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కొమురోజు సోమన్న, మహేందర్‌రెడ్డి, ముస్కురా ఒరెడ్డి,తౌడుసుమల్లేష్, పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఏసీపీ



**బెల్లంపల్లి, మే 3, (జనం సాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కృ ష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులను శనివారం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అభినందించారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం ప్రక టించిన పదో తరగతి ఫలితాలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. వావిలాల సాయి త్రిగున్ 558/600, బోడకుంట వర్ష 553/600 సాధించి టాపర్లుగా నిలిచారు. టాపర్లను ఏసీపీ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. 20 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ రవిప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారమేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి



**నడికూడ, మే 3 (జనంసాక్షి):** ప్రజలు కుష్టు వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఆరోగ్య వైద్య అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున నడికూడ మండల కేంద్రం, చర్లపల్లి గ్రామంలో పర్యటించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ మాసంలో ఆశా కార్యకర్తలు గ్రామ గ్రామాన సస్పెక్ట్ లెప్రసీ కేసులు, తెల్ల మచ్చలు గల వారిని గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేపట్టగా, శనివారం రోజున ఆ కేసులను పరీక్షించేందుకు జిల్లా స్థాయి అధికారుల బృందం గ్రామాల్లో పర్యటించి అనుమానాస్పద మచ్చలు గల వారిని పరీక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాగి వర్ణం గల తెల్ల మచ్చలు, స్పర్శ కోల్పోయి మచ్చలపై వెంట్రుకలు రాలిపోవడం, నొప్పి లేకుండా ఉండే వాటిని అనుమానాస్పద లెప్రసీ వ్యాధిగా భావించి గ్రామాలలోని ఆశ, ఏఎన్ఎం, స్థానిక రాయపర్తి పీహెచ్సీ వైద్యాధికారిణి ని సంప్రదించి చికిత్స తీసుకోవాలని కోరారు. ప్రజలు వ్యాధిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీ సర్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**మల్హర్, మే 03(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండల పరదిలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన ఆడుప కిషన్, సుధాటి వెంకటేష్ లు మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధుకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుచు నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తని తన కుటుంబ సభ్యునిగా భావించి వారికీ ఎల్లప్పుడు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాసరావు, జాగరి హరీష్,తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు మధుసూదన్ రావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ యంసిపిఐ రాష్ట్ర మహా సభను జయప్రదం చేయండి




**మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** మహబు బాబాద్ జిల్లా కేంద్రంలో యంసిపిఐ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యంసిపిఐ జిల్లా కార్యదర్శి పాను గంటి నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ యంసిపిఐ పార్టీ మహాసభలు వరం గల్ నగరంలో మే 26,27,28 తేదీలో జరుగుతాయని ఎలక్షన్ మేనిపెస్టోలో చేసిన వాగ్దానాలను అమలు చేయలనే డిమాండ్‌తో భారీ సభ నిర్వహణ ఉంటుంద ని కావున కార్మికులు, వ్యవసాయ రైతులు మహిళలు యూవత విద్యా ర్థులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలనీ వారు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో మరిపెల్లి మొగిలి ఎస్ శ్రీనివాస్ వీరబాబు ఉల్లి ప్రతాప్ దెయ్యాల కుమార్ కే రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆర్చ్ నిర్మాణానికి స్థల పరిశీలన



**రేగొండ,మే 03 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయ ఆర్చ్ నిర్మాణానికి శనివారం స్థలాన్ని పరిశీలించారు. హైదారాబాద్ కి చెందిన డా.ఏడునూతుల సీతా రాంరెడ్డి ఆర్చ్ నిర్మాణానికి సహకారం చేయడానికి ముందుకు వచ్చారు. కాగా తమిళనాడు కు చెందిన శిల్పి సుబ్రహ్మణ్యంతో అంచనాలను రూపొందించారు. ఈ సందర్భంగా డా.సీతారాం రెడ్డి మాట్లాడుతూ మా తాత సీతారాంరెడ్డి తన భూమిలో విగ్రహాలు లభించడంతో స్వాతంత్ర్యం పూర్వం వేణుగోపాలస్వామి ఆలయాన్ని నిర్మించారన్నారు. వారి పేరును నిలబెట్టేలా అంచలంచెలుగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఆర్చ్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేసి ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త అర్చకులు సురేష్ ఆచార్యులు, ఆలయ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నామాల రమేష్, ధర్మకర్త అశోక్ రెడ్డి, గ్రామస్తులు ఏనుగు జనార్దన్ రెడ్డి, పొద్దుటూరి వెంకట్ రెడ్డి, వాకిటి సురేందర్ రెడ్డి, అనూష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్త నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి



**- ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి**

**భూపాలపల్లి మే 3 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా జిఎం ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్ లో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత సంబంధించి అన్ని గనుల మేనేజర్స్, షిఫ్ట్ ఇంచార్జి లతో ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. సంస్థ నిర్దేశించిన ప్రకారం లక్ష్యాలను సాధించేందుకు అందరూ కూడా కృషి చేయాలని కోరారు. ఎస్‌డిఎల్ యంత్రముల పనిగంటలు పెంచాలని ఆయన సూచించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆయన అధికారులకు, ఉద్యోగులకు తెలియజేశారు. కార్మికులు తప్పనిసరిగా కార్మికులకు ఇన్సెంటివ్ రావాలంటే నిర్దేశించిన టన్నుల బొగ్గు రవాణ జరిగేలా చూడాలని కార్మికులు 22 రోజులకు తగ్గకుండా హాజరు కావాలని జియం కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం కవింద్ర , ఉన్నతాధికారు బిక్షమయ్య, వెంకటరమణ, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి ప్రకటనలో తెలియజేశారు.

## అప్పు చెల్లించడం లేదని యువకుని వినూత్న నిరసన



**శాయంపేట, మే 3 (జనంసాక్షి):** శాయంపేట మండలం ప్రగతిసింగారం గ్రామానికి చెందిన యువకుడు తన దగ్గర తీసుకున్న అప్పు తిరిగి చెల్లిం చలే దని ఫ్లెక్సీతో వినూత్న నిరసనకు దిగాడు. వివరాల్లోకి వెళితే ప్రగతి సింగారం మాజీ సర్పంచ్ భర్త రమణారెడ్డి అప్పు తీసుకొని అడిగినప్పుడల్లా కాలయాపన చేస్తున్నాడని బాధితుడు సందీప్ రెడ్డి తెలిపాడు. అప్పు తీసుకున్న వ్యక్తి యొక్క ఫోటోను , అప్పు కాగితాలను ఫ్లెక్సీ కొట్టించి గ్రామంలో ఫ్లెక్సీ పట్టుకొని తిరుగుతు ఇలాంటి వారికి డబ్బులు అప్పుగా ఇచ్చి సామాన్య ప్రజలు మోస పోవద్దని గుర్తు చేస్తూ నిరసన తెలుపుతున్నాడు.

## ఉచిత క్రీడా శిబిరమును సద్వినియోగం చేసుకోవాలి

**చిట్యాల ఏప్రిల్ 3(జనంసాక్షి):** ఉచిత క్రీడా శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి చిర్ర రఘు తెలిపారు .మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జిల్లా యువజన ,క్రీడా శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడా శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 14 ఏళ్ల లోపు బాల బాలికలు ఉపయోగించుకోవాలని, క్రీడా నమోదుకు 7287920319 చరవాణిలో సంప్రదించగలరని ఒక ప్రకటనలో తెలిపారు.

# వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**నస్పూర్, మే 3, (జనంసాక్షి):** వేసవి సెలవులలో విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందిస్తూ పాఠ్య, పాఠ్యేతర అంశాలను అందిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి బాలికల వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వేసవిలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్,స్పీడ్ మాథ్స్,డాన్స్,మ్యూజిక్, యోగ, మెడిటేషన్, కంప్యూటర్ కోచింగ్, పెయింటింగ్ మొదలైన అంశాలలో శిక్షణ అందించేందుకు శిబిరం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. శారీరక, మానసిక ఎదుగుదలకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని,ఈనెల 17వ తేదీ వరకు 15 రోజులపాటు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.క్రీడలు,ఇతర రంగాల్లో జట్టులో ఉన్న సభ్యులందరూ కలిసికట్టుగా కృషి చేస్తేనే విజయం సాధించవచ్చని అన్నారు. ప్రతి రోజు కొత్త విషయాలు నేర్చుకోవాలని,వేసవి శిక్షణ శిబిరాలలో విద్యార్థులకు కొత్త విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు .క్రీడలు,సంగీతం,చిత్రలేఖనం,ఇతర రంగాల్లో ప్రయ ఓత్నించడమే తొలి విజయమని, ఏకాగ్రత, ఇష్టంతో నేర్చుకుంటే నైపుణ్యత సాధించవచ్చని అన్నారు.ఏ అంశం లోనైనా నిరంతరం ప్రయత్నిస్తే ఆ రంగంలో రాణించవచ్చని,ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే క్రమశిక్షణ,చిత్తశుద్ధితో ప్రయత్నించాలని తెలిపారు.జిల్లాలోని 18 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల నుండి దాదాపు 200 మంది విద్యార్థులను తీసుకురావడానికి ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ సమన్వయకర్తలు చౌదరి,సత్యనారాయణ మూర్తి, నస్పూర్ మండలం విద్యాధికారి దామోదర్ రావు, శిబిరం సమన్వయకర్త,నస్పూర్ ప్రత్యేక అధికారి మౌనిక,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఆరోగ్య సేవలు పెంచాలని జూమ్ మీటింగ్ నిర్వహించిన

**- జిల్లా వైద్యాధికారి గోపాలరావు**



**ములుగు ప్రతినిధి, మే 03(జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న మిడిల్ హెల్త్ ప్రొవైడర్స్ కు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లలో అందించే సేవలైన గర్భిణీ స్త్రీలు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై, పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల సేవలు, కిషోర్ బాలికల సేవలు, కుటుంబ నియంత్రణ, సంక్రమిక వ్యాధులు, అసంక్రమిక వ్యాధులు మరియు మైనర్ ఎలిమెంట్స్ మొదలగు సేవలు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్‌లో సేవలు పెంచాలని, అదేవిధంగా హెల్త్ - మేలా కార్యక్రమంలో గ్రామాలలో హెల్త్ - క్యాంపులు నిర్వహించి, ఎండా కాలంలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, చిన్న పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, లేనియెడల శాఖ పరమైన చర్యలు ఉంటాయని జూమ్ మీటింగ్లో డాక్టర్ గోపాలరావు తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ - లైన్ లిస్టులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, అసంక్రమిక వ్యాధుల ప్రోగ్రాంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్, సూపర్వైజర్స్ తో, కోఆర్డినేట్ చేసుకొని, జిల్లా ప్రధాన కా ర్యాలయానికి పంపించాలని తెలిపారు. అదేవిధంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా, పిల్లలకు టీకాలు వేసిన తర్వాత వాటి వివరాలను శిశు ఆరోగ్యం పోర్టర్‌లో ఎంటర్ చేయాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని వివరించారు. అదేవిధంగా తల్లీ ఆరోగ్యం ,పోషకాహార కార్యక్రమము, జాతీయ టీబి నియంత్రణ కార్యక్రమాలు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను 100% చేయాలని, లక్ష్యాలు సాధించని సిబ్బందిపై కూడా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్ డెమో సంపత్, ఎన్సిడి కోఆర్డినేటర్ వెంక రెడ్డి, డిడిఎం ప్రవీణ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు రాకుండా విరిగిపడిన చెట్లను తొలగించిన డ్రైవర్ ప్రయాణికులు



**చెన్నూర్ ,మే3 (జనంసాక్షి):** నియోజకవర్గంలోని జైపూర్ మండలంలో గల కిష్టాపూర్ గ్రామంలో బస్సు రాకుండా నడిరోడ్డుపై అకాల వర్షానికి కరెంటు స్తంభాలు చెట్లు విరిగి అడ్డుగా పడడం జరిగింది. గత రెండు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వాన గాలి బీభత్సానికి రోడ్డుపై చెట్లు, స్తంభాలు పడడంతో రెండు రోజులుగా మంచిర్యాల్ నుండి శివారం మీదుగా చెన్నూర్ వెళ్లే ఆర్టీసీ బస్సు వెనకకు మళ్ళి పోవడం జరిగింది. శనివారం రోజు బస్సు డ్రైవర్ శ్రీనివాస్ ప్రయాణికులతో కిష్టాపూర్ వరకు వచ్చి కిష్టాపూర్ లో విరిగిపడిన చెట్లను బస్సు వెళ్లే అంత తొలగించి బస్సు నడపడం జరిగింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు స్పందించి పేద ప్రజల సౌకర్యార్థం జైపూర్ చెన్నూర్ మండలాలను కలుపుతూ 20 గ్రామాల మీదుగా ప్రయాణించే ఆర్టీసీ బస్సు సజావుగా నడిచేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు.

## ఉచిత కబడ్డీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**- కబడ్డి కోచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే ఉచిత కబడ్డీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఖేలో ఇండియా కబడ్డి కోచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా యువజన క్రీడల అధికారి చిర్ర రఘు ఆదేనుసారం భూపాలపల్లి సింగరేణి అంబేద్కర్ స్టేడియంలో వేసవి ఉచిత కబడ్డీ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు అంబేద్కర్ స్టేడియం నందు పేరు నమోదు చేసుకోవాలన్నారు. పేరు నమోదు చేసుకున్న క్రీడాకా రులకు ఉదయం 6గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 5:30 గంటల నుండి 7:30 గంటల వరకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, పూర్తి వివరాలకు 9948549049 నెంబర్‌లో సంప్రదిం చాలని ఆయన కోరారు.

# నూతన ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

**- ఉపాధిహామీ, ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష**



**మల్హర్, మే 03(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల ఎంపిడిఓగా ఎన్ శ్రీనివాస్ శనివారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోగా ఎన్ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించడంతో మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, కార్యాలయం సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. విదులలో నిర్లక్ష్యం వహించకుండా పని చేయాలని అన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస పథకం, ఉపాధి పనులు పై సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ పీవో హారీష్‌తో పాటు, అన్ని గ్రామాల పంచా యతీల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తరుగు పేరుతో మోసం చేస్తే సహించేది లేదు

- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు ఉండొద్దు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే సహించేది లేదని, కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో జీవనజ్యోతి మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు లాభం పొందేలా చూడాలని చెప్పారు. అదేవిధంగా రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకురావాలని అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టార్పాలిన్లు, గన్నీలు, వేయింగ్ యంత్రాలు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతు కుటుంబాల వివరాలు, పంట నష్టం వివరాలు తీసుకోవాలని, వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో వివరాలను సక్రమంగా పంపించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి నివేదికలు తయారు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్

**మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 3 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు ప్రజా కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశనికి సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులు సేవాలాల్ రైతు సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ .కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్గఢ్ ప్రాంతంలోని కర్రెగుట్ట లో పారా మిలటరీ బలగాలను ఉపయోగించి నక్సలైట్లను అంతం చేయాలనే ఉద్దేశంతోనే అక్కడున్నటువంటి అమాయక ఆదివాసి గిరిజనులను చంపుతున్నారని వెంటనే ఆపరేషన్ ను నిలిపివేయాలని లేనిపక్షంలో రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలను ప్రజా కుల సంఘాలను సబ్బండ వర్గాలను కలుపుకొని పెద్ద ఎత్తున్న పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. చంపే హక్కు మీకు ఎవరిచ్చారని ఈ భూమి మీద ప్రతి ప్రాణికి జీవించే హక్కు ఉందని తండ్రి హోదాలో పాలించవలసినటువంటి కేంద్ర ప్రభుత్వం ఈ దేశంలోని అమాయక గిరిజన గిరిజన బిడ్డల్ని నక్సలిజం పేరుతోనే చంపుతుంటే చూస్తూ ఊరుకోమని కేంద్ర ప్రభుత్వం కావాలని అడవి ప్రాంతంలో ఉన్నటువంటి కనిజ సంపదను దోచుకోవాలనే కుట్రలో భాగంగానే అక్కడ ఉన్నటువంటి గిరిజనులను కగార్ పేరుతోనే చంపుతున్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమాలు చేపడబోతున్నామని



అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ నాయకులు సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి బాధావత్ రాంబాబు నాయక్, చిన్న గూడూరు మండల అధ్యక్షులు బాదావత్తు సురేష్ నాయక్, ధరావత్ బాలు నాయక్ బోడ రమేష్ నాయక్ సీతారాం నాయక్ మాల మహానాడు నాయకులు బెజ్జం ఐలయ్య గారు, యాదగిరి గారు నవీన్ గారు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో మహా అన్నదానం

- రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమే
- కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయం
- గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ గోవింద నాయక్



**ములుగు ప్రతినిధి,మే 03(జనంసాక్షి):** ములుగు మండలంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ గోవింద నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజున ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో 400 మందికి భోజన ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఆపదలో ఆదుకునే వ్యక్తి, ప్రభుత్వ ఆసుపత్రికి 22 లక్షలతో అంబులెన్స్ కొనితెచ్చిన నాయకుడు లక్ష్మణ్ బాబు అని అన్నారు. ఎంతో మందికి సేవ చేశాడని అతని పుట్టినరోజు సందర్భంగా అన్నదానం ,రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ఇటీవల జరిగిన రజితోత్సవ మహాసభ విజయవంతం కావడమే నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, మల్లంపల్లి మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గొర్రె సమ్మయ్య, జన్నారపు శీను, సత్యనారాయణ రావు, మండల ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, సీనియర్ నాయకులు వేల్పుల సత్యం, గడ్డమీద భాస్కర్, బుల్లెట్ ఓదెలు, ఆదిరెడ్డి, ముడుతనపల్లి మోహన్, మెరుగు సంతోష్, దూడబోయిన శ్రీనివాస్, నేరెళ్ల శంకర్, వాకుండోత్ రాందాస్, యువరాజ్, శ్రీధరపు సంతోష్, గజ్జి నగేష్, డిస్టిక్ సోషల్ మీడియా నాయకులు నాజర్, కోడపాక మహేందర్, కో ఆప్షన్ మెంబెర్స్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

మహదేవపూర్: మే 3(జనంసాక్షి): కాటారం మండలం చిదినేపల్లి గ్రామానికి చెందిన మార్క రాజేందర్ అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు సిద్దినేపల్లి గ్రామానికి చెందిన మార్క రాజేందర్ కాటారం మండల కేంద్రంలో ఫెర్టిలైజర్ షాపు నిర్వహిస్తుండేవాడని అతని వద్ద నుండి రైతులు ఎరువులను తరువాత డబ్బులు చెల్లిస్తామని ఉద్దెరకు తీసుకొని పోవడం జరిగింది. అతని నుండి సుమారు 20 లక్షల రూపాయలు ఖాతాలు ఉద్దెర పడి ఉండడంతో అత ను తీవ్రమైన మనస్థాపనకు చెంది గత నెల 28న ఇంటి నుండి వెళ్లిపోయి శనివారం మహదేవపూర్ పరిసరాల ప్రాంతంలోని అయ్యప్ప స్వామి టెం పుల్ సమీపంలో ఊరివేసుకొని మృతి చెందగా తన భార్య అయిన మార్క స్రవంతికి మృతుడి సమాచారం తెలువగానే మహదేవపూర్ పోలీస్‌లకు ర్యాదు చేయగా ఎస్సై టి.శశాంక్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యోగుల జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ గా నూతన బాధ్యతలు చేపట్టిన గజ్జల రామ్ కిషన్

**వరంగల్ ఎంజీఎం, మే 3(జనంసాక్షి):** తెలంగాణ ఉద్యోగుల జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ గా నూతన బాధ్యతలు చేపట్టిన గజ్జల రామ్ కిషన్ కి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు మేక అనితాకుమారి ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా రామ్ కిషన్ మాట్లాడుతూ అంగన్వాడి మరియు హెల్పర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, అలాగే ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు వేసవి సెలవులు ప్రకటించినందుకు ప్రభుత్వానికి అంగన్వాడి అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి భవాని , సహాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి కోశాధికారి, హైమ, ఉపాధ్యక్షు రాలు ఎస్తేరు స్వరూప, రమ, సహాయ కార్యదర్శులు సునీత,ఊర్మిళ, కోమలత, జ్యోతి భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

## ఉపాధిహామీ, ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష

**మల్హర్, మే 03(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల ఎంపిడిఓగా ఎన్ శ్రీనివాస్ శనివారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోగా ఎన్ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించడంతో మండలంలోని ఆయా గ్రామాల పం చాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, కార్యాలయం సిబ్బంది ఘనంగా స్వాగ తం పలికి సన్మానించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బం దితో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. విదులలో నిర్లక్ష్యం వహిం చకుండా పని చేయాలని అన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస పథకం, ఉపాధి పనులు పై సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఏపీవో హరీష్‌తో పాటు, అన్ని గ్రామాల పంచా యతీల కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రపంచ తెలుగు సాహితీ

## సంబురాలకు బుజేందర్‌కు ఆహ్వానం



**పాలకుర్తి, మే 03 (జనంసాక్షి):** ఏలూరులో మే నెల 10, 11 తేదీలలో నిర్వహి ంచనున్న ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు- కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవాలకు రావలసిందిగా జనగామ జిల్లా బమ్మెర గ్రామానికి చెందిన కవి, కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేంధర్ కు ఆహ్వానం అందినట్లు తెలిపారు. కళావేదిక నిరంతర సాహితీ సాంస్కృతిక క్రతు వులో భాగంగా తెలుగు భాష, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు సంప్రదాయ పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది కార్యక్ర మాలను నిర్వహిస్తున్న కళావేదిక అంతర్జాతీయ సీఈవో కత్తిమండ ప్రతాప్, కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షు రాలు జి. ఈశ్వరీ భూషణం, కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.పార్థసారథిలు ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు హాజరై ప్రతిభను కనబరి చాలని కోరుతూ ఆహ్వానం పంపినట్లు బుజేంధర్ తెలిపారు. ఏలూరులో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు వెళుతున్నట్లు భుజందర్ పేర్కొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల పూజలు



**పాలకుర్తి, మే 03 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని పురాతనమైన శ్రీపాటి మీది ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆంజనేయ స్వామి భక్తులు మాలాదరణ ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి గంగు రఘుశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి చందనం వేసి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వ హించారు, కోరిన కోరికలు తీర్చే భక్తాంజనేయ స్వామికి మాలాధా రణ ధరించిన భక్తులు భజన కీర్తనలు పాడుకుంటూ స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా ఆంజనేయ స్వామి భక్తులతో కిటకిటలాడింది.

## నియోజకవర్గ కేంద్రంలో నాకాబంది

- వాహనాల తనిఖీ.. రోడ్డు భద్రతపై అవగాహన
- మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు
- ఏఎస్పీ రాజేష్ మీనా



**ఖానాపూర్ మే 03 (జనంసాక్షి):** నియోజకవర్గ కేంద్రంలో ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు నాకాబందీ కార్యక్రమం నిర్వహించారు. శనివారం నాకబంది సందర్భంగా ఎన్టీఆర్ చౌరస్తాలో సాయంత్రం 6 గంటల నుండి వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రాజేష్ మీనా మాట్లా డారు. 18 సంవత్సరాలు పూర్తికాని మైనర్లు వాహనాలు నడిపినట్లు అయితే కఠిన చర్యలు తప్పవని, వాహనాలు నడిపిన పిల్లల తల్లిదండ్రులే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన నొక్కి చెప్పారు. ప్రతి వాహన చోదకుడు వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలను సరిచూసుకోవాలని, అలాగే వాహ నానికి నంబర్ ప్లేట్ తప్పక బిగించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా ఉండాలని రోడ్డుపై వాహనాలు నడిపేవారు బాధ్యతగా వ్యవహరి ంచవలసి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రోడ్డు నిబంధనలు అతిక్రమిం చినట్లయితే నిబంధనల ప్రకారం శిక్షలు తప్పవు అన్న సంగతి వాహనా చోద కులు గుర్తు ఎరగాలని సూచించారు. మైనర్లతోపాటు వారి తల్లి దండ్రులకు వా హన చోదకులకు ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ సీహెచ్.అజయ్, ఇన్చార్జి ఎస్సై శ్రావణి తో పాటు ఏఎస్ఐ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

జనంసాక్షి

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**– కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**



**శాయంపేట, మే 3 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో దీన్ దయాల్ ఉపాధ్యాయ, గ్రామీణ్ కౌశల్య యోజన కార్యక్రమంలో భాగంగా గ్రామీణ నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ చేసి ఉపాధి వైపు మళ్ళించే విధంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలోని 18-30 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువకులు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో నాలుగు నెలలు వివిధ రంగాలలో ఉచితంగా నైపుణ్య శిక్షణ అందించి, ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ జ్ఞానాన్ని పెంచి భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం ప్రధానంగా తీసుకున్నారని, ఈ కోవలోనే ఇలాంటి కార్యక్రమాలు, జాబ్ మేళాలు నిర్వహి స్తున్నారని తెలిపారు. రాబోవు రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టడం జరుగుతుందన్నారు. శిక్షణలో భాగంగా మండల పరిధిలో సుమారు 50 మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు సునీల్, శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చల్ల చక్రపాణిబిమారేపల్లి రవీందర్ చిందంరవి దుబాసి కృష్ణమూర్తి భాస్కర్ మారేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు యూవత దూరంగా ఉండాలి

**– మానుకోట ఎమ్మెల్యే డా,మురళి నాయక్**



**మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** యువత భవిష్యత్తు, దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల పై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినందనీయమని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. శనివారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక పోస్టర్లను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు శాంతన్ రామరాజుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని మన జిల్లాను డ్రగ్స్ మరియు గుట్కారహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని డాక్టర్ మురళి నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ , శ్రీనివాస్, భగవాన్ రెడ్డి, సుధీర్, శ్యామ్, రంగారెడ్డి తదితరులు పాల్గొనగా, అనంతరం డ్రగ్స్,గుట్కా, మాదకద్రవ్యాలపై రూపొందించిన పోస్టర్లు కరపత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆవిష్కరించారు.

# పోలీసుల నిఘా నీడలో నీట్ ప్రవేశ పరీక్ష




**వరంగల్ ప్రతినిధి మే 3(జనంసాక్షి):** వరంగల్ పోలీస్ కమిష నరేట్ పరిధిలో ఆదివారం జరగనున్న నీట్ (యూ.జి) పరీక్ష సజావుగా నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సంబంధిత పోలీస్ అధికారులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న .ఈ పరీక్షకు అభ్యర్థులను కేంద్రంలోనికి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వర కు మాత్రమే అనుమతించాలని అన్నారు . అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని.పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్, /(144) సెక్షన్ అమ లులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగ డానికి వీలులేదని, 100 మీటర్స్ వపల ఉన్న అన్నీ జిరాక్స్ షాప్ మూసివేయాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకొని వెళ్లరాదన్నారు. అన్నీ పరీక్ష కేంద్రాలు సిసి కెమెరాల పర్యాయవేక్షణలో ఉంటాయ న్నారు. సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమ తించాలని, పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ.. పటిష్ట బందోబస్తు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అలాగే పరీక్ష కు హాజరయ్యే అభ్యర్థులకు సీపీ సూచనలు చేస్తూ అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కా ర్డు, 2- పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, 1- పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటో లను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల యొక్క ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించేది లేదని, అలాగే షూస్, సాక్స్, బెల్ట్, బంగారు,వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని. ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్స్పరెంట్/ పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అడ్మిట్ కార్డ్ నందున్న సూచనలు పాటిస్తూ.. పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని పోలీస్ కమిషనర్ అభ్యర్థులు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్‌తో పాటు ఐటీ కోర్, కమ్యూనికేషన్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ మండల అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం

**– మంత్రి సీతక్క**




**కొత్తగూడ మే 3 (జనంసాక్షి):** మహబూబాద్ జిల్లా ములుగు నియోజకవర్గంలోని కొత్తగూడ గంగారం మండలాలను కచ్చితంగా ఇతర మండలాల వలే అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా కొత్తగూడ గంగారం మండలాలలో దాదాపు అన్ని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని , త్వరలో మిగిలిన రోడ్లను కూడా ప్రతి గ్రామంలో గల్లీ గల్లీన నిర్మాణం చేపడతామని అన్నారు. గతంలో గంగారం మండల ప్రజలు భారీ వర్షాల కారణంగా వాగులు ఉదృతంగా ప్రవహించడంతో అనేక ఇబ్బందులు పడేవారని నేడు ఆ సమస్య లేకుండా బ్రిడ్జిలు కల్వర్ట్ల నిర్మాణం, వెడల్పు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. కుల గణన చారిత్రాత్మక నిర్ణయం అని కుల గణనపై బిఆర్ఎస్ బిజెపి నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి సీతక్క ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, మాజీ జెడ్పిటిసి పుష్పలత, మాజీ ఎంపిపి విజయ రూప్ సింగ్,కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, పాల్గొన్నారు.

## అకాలవర్షానికి పంట నష్టపోయిన

# రైతులను ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**– మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**



**మహదేవపూర్, మే 3 (జనంసాక్షి):** అకాల వర్షానికి పంటనష్టపోయిన రైతులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేలు ప్రభుత్వమే చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. మహదేవపూర్ లోని ధాన్యము కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అకాల వర్షం కురియడంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది కానీ ఇప్పుడు ధాన్యాన్ని రైస్ మిల్లుల దగ్గర దింపుకోవడం లేదని కానీ రైతులతో కలిసి రైస్ మిల్లులను ముట్టడి స్తామన్నారు. అలాగే 40 ఏండ్లుగా అధికారంలో ఉంటూ ప్రజల గురించి ఆలోచన చేయడం లేదని అదేవిధంగా ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు సరైన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంన్కారి భవాని ప్రకాష్. మాజీ దేవస్థానం చైర్మన్ పోత వెంకట స్వామి. మహిళా నాయకురాలు గీతా. టిఆర్ఎస్ యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్లీ బర్డ్‌ను సద్వినియోగం చేసుకోండి



**వరంగల్ ఎంజీఎం,మే 3 (జనంసాక్షి):** ఎర్లీ బర్డ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఏడవ తేదీ వరకు గడువు పొడిగించినందున ప్రాపర్టీదారులు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలసి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి, 5% రిబెట్ (ఎర్లీబర్డ్ఆఫర్) వసూళ్ల, హీట్ వేవ్ పై సమీక్షించి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎర్లీ బర్డ్ ద్వారా ఆస్తి పన్ను చెల్లిస్తే ఐదు శాతం రిబేట్ పొందవచ్చు అని, ఇప్పటివరకు బల్దియా వ్యాప్తంగా 25 కోట్ల రూపాయలు ఆస్తి పన్ను వసూలు అయిందన్నారు. ఇంక మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున నగర ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించి 5 శాతం రిబేట్ పొందాలని కోరారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ ప్లాట్ల క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించు గడువు నేటితో ముగుస్తుందని, ఇప్పటివరకు 30,500 మంది ప్లాట్ల క్రమబద్ధీకరణకు 170 కోట్ల రూపాయల ఫీజు చెల్లించారని తెలిపారు. అధికారులు ఫీజులు చెల్లించిన వారికి త్వరితంగా క్రమబదీకరణ ప్రొసీడింగ్లు జారీ చేయాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శుక్రవారం హైదరాబాద్లో హీట్ వేవ్ పై తీసుకోవాల్సిన చర్యలపై ఏక్షన్ ప్లాన్ విడుదల చేసి ఆదేశించిన విధంగా చర్యలు తీసుకోవాలని మేయర్ అన్నారు. వేసవిలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలు రక్షించుకునేందుకు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని మేయర్ అధికారులను కోరారు. అధిక ఉష్ణోగ్రతలు వడగాల్పుల దృష్ట్యా ఇప్పటికే నగరవ్యాప్తంగా చలివేంద్రాలు, ముఖ్య కూడళ్ల వద్ద గ్రీన్ షెడ్లు బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి రెడ్ మార్క్ స్టిక్కర్ వేసి వర్షాకాలానికి ముందే ఆయా శిథిల గృహాలను తొలగించేలా ప్రణాళిక బద్దంగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని డిఎఫ్ ఓ ను ఆదేశించారు. జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే మాట్లాడుతూ సమన్వయంతో ఎండలు, వడగాలుల నుంచి ప్రజలు రక్షించుకునేందుకు అవగాహన కల్పించాలని సూచించారు . ఎర్లీ బర్డ్ ద్వారా పన్ను పై 5 శాతం రిబెట్ అవకాశం ఈ నెల 7వ తేదీతో ముగిస్తున్నందున ఆస్తి పన్ను చెల్లింపుదారులు చెల్లించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమీక్షలో అదనపు కమిషనర్ జొనా, ఉప కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్, డీఎఫ్ఓ శంకర్ లింగం టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.